ఆంధ్రజ్యోతి





NITI Aayog

మారుమూల పల్లెకు అంతర్జాతీయ గుర్తింపు

పెంబి మండలంలో భూసార పరీక్షలు (ఫైల్)

- నీతి అయోగ్ ర్యాంకింగ్‌లో పెంబికి నాలుగవ ర్యాంకు
- 40 అంశాల అమలులో అగ్రస్థానం
- ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (ఎబీపీ)లో ముందు వరుస
- జిల్లాకు కోటి రూపాయలు మంజూరు

నిర్మల్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని దట్టమైన అడవుల మధ్య ఉన్న మారుమూల మండల కేంద్రం పెంబి జాతీయ స్థాయిలో అగ్రస్థానం దక్కించుకుంది. కేంద్రప్రభుత్వ పరిధిలోని నీతిఅయోగ్ ఆధ్వర్యంలో కొనసాగే ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (ఎబీపీ)లో పెంబి దేశంలోని మరో 500 గ్రామాలతో పోటీ పడి ముందు వరుసలో నిలిచింది. ఏబీపీ అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో నాలుగవ స్థానం దక్కగా జోన్- 3 కేటగిరిలో రెండోస్థానం దక్కించుకుంది. కాగా కొంతకాలం క్రితమే దేశవ్యాప్తంగా నీతిఅయోగ్ సంస్థ దేశంలోని 500 మారుమూల గ్రామాలను ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం కింద ఎంపిక చేసింది. అందులో పెంబికి కూడా చోటు దక్కింది. అప్పటి నుంచి పెంబితో పాటు ఆ బ్లాక్‌లోని మిగతా మారుమూల గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పన కోసం నీతిఅయోగ్ సంస్థ నిధులను మంజూరు చేస్తోంది. ఇప్పటికే అమలవుతున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ప్రగతిని నీతిఅయోగ్ సంస్థ ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిగణలోకి తీసుకొని ర్యాంకింగ్‌లు కేటాయిస్తోంది. ర్యాంకుల ఆధారంగా మౌలిక సౌకర్యాల కల్పన కోసం అవసరమయ్యే నిధులను మంజూరు చేస్తోంది. అయితే 2024 అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు మూడు నెలల మాసానికి గానూ ఇక్కడ జరుగుతున్న మౌలిక సౌకర్యాల కల్పన పనులను నీతిఅయోగ్ లెక్కగట్టింది. దీని ఆధారంగా జాతీయస్థాయిలో పెంబికి నాలుగవస్థానం కేటాయించింది. జోనల్‌స్థాయి లో పెంబి రెండోవ ర్యాంకు దక్కించుకుంది. వీటన్నింటి ఆధారంగా జిల్లాకు కోటి రూపాయలను మంజూరు చేస్తూ నీతిఅయోగ్ ఉత్తర్వులు జారీ చేసింది. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటూ దట్టమైన అడవుల్లో ఉన్న పెంబి బ్లాక్‌కు జాతీయ స్థాయిలో నాలుగవ స్థానం దక్కడం పట్ల జిల్లా యంత్రాంగంతో పాటు సంబంధిత శాఖల అధికారులు స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



పెంబి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రం ఇదే

మౌలిక సౌకర్యాల కల్పనకే ప్రాధాన్యం

ఇదిలా ఉండగా నీతిఅయోగ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద మౌలిక సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. మొత్తం 40 అంశాల ప్రాతిపాదికన పనులను చేపట్టాల్సి ఉంది. ఈ అంశాల ఆధారంగానే ర్యాంకింగ్‌లను సైతం కేటాయిస్తున్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, వ్యవసాయం, సామాజిక అభివృద్ధితో పాటు సహజ ప్రసవాలను పెంపొందించడం, విద్యార్థులకు పోషకాహారం అందేట్లు చేయడం లాంటి అంశాలను ఇందులో చేర్చారు. ముఖ్యంగా కెపాసిటీ బిల్డింగ్, కమ్యూనిటీ పార్టిసిపేషన్ లాంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణత అభిమాన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 500 బ్లాక్‌లలో అమలు చేస్తున్నారు.



విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం

జిల్లాలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద విద్యా, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ రెండు రంగాలపై ఎక్కువ ఫోకస్ పెడుతూనే మిగతా 40 అంశాలను కూడా విశ్లేషించి దానికి అనుగుణంగా మార్గదర్శకాలను జారీ చేస్తునారు. ఈ అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకొని అక్కడి ప్రగతి ఆధారంగా నీతి అయోగ్ సంస్థ నిధులను సైతం మంజూరు చేస్తోంది. పెంబి బ్లాక్‌లో 43 పాఠశాలలుండగా రెండు యూపీఎస్‌లు, ఒక కేజీబీవి, రెండు ఆశ్రమ పాఠశాలలు కొనసాగుతున్నాయి. దీంతో పాటు 38 ప్రైవేటు పాఠశాలలు కూడా ఈ బ్లాక్‌లోని విద్యార్థులకు చదువును అందిస్తున్నాయి. అలాగే మొత్తం బ్లాక్‌లోని 1180 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా ఒక్కరు కూడా డ్రాపౌట్ లేకపోవడం విశేషంగా చెప్పవచ్చు. అలాగే వైద్య పరంగా ఒక పీహెచ్‌సీతో పాటు సబ్ సెంటర్‌లు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా కూడా 40 అంశాలకు సంబందించిన ఇండికేటర్‌లను అమలు చేస్తున్నారు. 40 అంశాల ఇండికేటర్ ద్వారానే రాబోయే రోజుల్లో కూడా ర్యాంకింగ్‌లను కేటాయించనున్నారు.

కలెక్టర్ చొరవతోనే..

కలెక్టర్ అభిలాష అభినవ్ మొదటి నుంచి నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే పలుసార్లు కలెక్టర్ పెంబి బ్లాక్‌ను సందర్శించడమే కాకుండా 40 అంశాల ఇండికేటర్స్ అమలుపై సమీక్ష సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే దీని అమలు బాధ్యతను అడిషనల్ కలెక్టర్‌లు, మండల స్థాయి అధికారులకు సైతం అప్పజెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో మౌలిక సౌకర్యాల వృద్ధికి సమిష్టిగా కృషి చేశారు. నీతి అయోగ్ ద్వారా మంజూరైన నిధులను క్రమ పద్దతిలో అమలు చేస్తూ విద్యా, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. ముఖ్యంగా సహజ ప్రసవాలు, అందరికి పౌష్టికాహారం అదే విధంగా చర్యలు తీసుకోవడం, మెరుగైన వైద్య సేవలు అందించడం, ఉత్తమ విద్యాబోధన కొనసాగించడం, బడి ఈడు పిల్లలందరు బడుల్లోనే చేరడం లాంటి కీలక అంశాల అమలుకు ప్రాధాన్యతనిచ్చారు. వీటన్నింటి ప్రగతి ఆధారంగా నీతి అయోగ్ సంస్థ పెంబి బ్లాక్‌ను జాతీయ స్థాయిలో నాలుగవ స్థానానికి ఎంపిక చేసి అదనంగా రూ.కోటి రూపాయలను కేటాయించింది.

లక్ష్మణచాందలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



బేతనిచర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

లక్ష్మణచాంద, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో గల బేతని చర్చి, సీఎస్ఐ చర్చి, నిస్సీ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బైబిల్‌లోని జీసస్ సువార్తలను చదివి వినిపించారు. శిలువలో ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను వివరించారు. మానవాళి శాంతియుత జీవనానికి అవసరమైన జీవన నడవడిక విధానాలను వివరించారు. శత్రువును సహితం క్షమించే దయ, కరుణ, ప్రేమలను వాక్యానుసారంగా బోధిస్తూ ప్రశాంతమైన జీవన నడవడికకు అవసరమైన పరిచర్యలను బోధించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏసుదాసు, విశ్వాసులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ



భూమి పూజ చేస్తున్న లోలం శ్యామ్‌సుందర్, డాక్టర్ దేవేందర్‌రెడ్డి

లోకేశ్వరం, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్‌సుందర్, డాక్టర్ దేవేందర్‌రెడ్డిలు పాల్గొని పూజ ఈ కార్యక్రమం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, లోకేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ కపిల్, పీఏసీఎస్ లోకేశ్వరం డైరెక్టర్లు సోమ సుధీర్‌రెడ్డి, బండి ప్రశాంత్, మండల అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగ విరమణ తప్పనిసరి'

లోకేశ్వరం, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ విరమణ తప్పనిసరి అని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని మండల విద్యాధికారి బి. చంద్రకాంత్ అన్నారు. మన్మథ్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన మల్కాగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాగౌడ్ సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లోకేశ్వరం మండల విద్యాధికారి బి. చంద్రకాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ పుష్ప, వీడీసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, వీడీసీ క్యాషియర్ భోజారాం, రిటైర్డ్ ఎంఈవో రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర ట్రస్ట్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ రఘుపతిరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



నిర్మల్ వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : రైతులందరూ జొన్నల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. నిర్మల్ నియోజకవర్గంలోని రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధర రూ. 3,371 ఉందని, రైతులందరూ తమ పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, నవీన్, నరేందర్, పద్మాకర్‌తో పాటు ధర్మాజీ రాజేందర్, భీమ్ రెడ్డి, రైతులు, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సోన్ మండల కేంద్రంలో..

సోన్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : రబీలో వరి పంటను సాగు చేసిన అన్నదాతకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సోన్ మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మార గంగారెడ్డి, హరీష్‌రెడ్డి, డాక్టర్ నరేష్, పోశెట్టి, నవీన్, ఐకేపీ ఏపీఎం గంగామణి, రైతులు పాల్గొన్నారు.

సాకెర గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

సోన్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాకెర గ్రామంలో రూ. 17 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు హరీష్‌రెడ్డి, సీన్, పోశెట్టితో పాటు జమాల్, జుట్టు దినేష్, శ్రీకాంత్‌రెడ్డి, విజయ్‌తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో మృతి చెందిన ప్రేమ్‌సాగర్ కుటుంబ సభ్యులకు పరామర్శ

సోన్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన ఆష్టం ప్రేమ్ సాగర్ ఇటీవల దుబాయ్‌లో హత్య గావించబడ్డాడు. ఈ విషయమై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు, విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి మృత దేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టారు. కాగా శనివారం ఆష్టం ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెండు మూడు రోజుల్లోపే ప్రేమ్ సాగర్ మృత దేహం స్వదేశానికి తీసుకువచ్చేందుకు అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 65 రద్దు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : జీవోనెంబర్ 65ను రద్దు కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు ఆయుష్ ఫార్మసిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సభ్యులు అశోక్, రమణలు తెలిపారు.

ఆర్థిక స్వావలంబన.. మహిళా సాధికారత దిశగా మెప్మా

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : పేద నిరుపేద మహిళలతో సంఘాలు నిర్మించి వారి ఆర్థిక తోడ్పాటు కోసం పని చేస్తున్న మెప్మా సంఘాల అభివృద్ధిలో ముందంజలో నిలుస్తోంది. పేద మహిళలకు ఉపాధి కల్పించడంలో సిబ్బంది సక్సెస్ అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు క్యాంటీన్‌ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికే నిర్మల్ జిల్లాలో ఐదు క్యాంటీన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. పరస్పర సహకారం, ఆర్థిక భాగస్వామ్యం, జీవనోపాధుల పెంపుదల, మహిళా సాధికారత లక్ష్యంగా మెప్మా ముందుకు వెళ్తోంది. ప్రతి సంవత్సరం ఆర్థికంగా లక్ష్యాలు సాధించడంలో ముందుంటున్నారు. ఇప్పటికి జిల్లాలో 2,850 స్వయం సహాయక సంఘాలు పని చేస్తున్నాయి. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి స్వప్నం నెరవేర్చే క్రమంలో నిర్మల్ వంతు భాగస్వామ్యం పూర్తవుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం 82 కోట్ల లక్ష్యం కాగా జిల్లా స్థాయిలో 86 కోట్ల రుణాలు అందజేయడం జరిగింది. సంస్థాగత నిర్మాణంలో భాగంగా 145 సంఘాల ఏర్పాటు లక్ష్యం కాగా ప్రస్తుతం 112 సంఘాలు ఏర్పాటు చేసి 77 శాతం పూర్తి చేయడం జరిగింది. మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీలలో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా మహిళా శక్తి కింద 3 క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.

క్యాంటీన్‌ల వివరాలు..

జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో క్యాంటీన్ ఏర్పాటు చేయగా, విజయ డైరీ వారి సహకారంతో కలెక్టర్ కార్యాలయంలో మరో క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు వారితో పాటు వచ్చే సహాయకులకు అందుబాటులో ఉండే విధంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో ఒకటి, మెటర్నిటీ ఆసుపత్రిలో మరొక క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే భైంసా పట్టణంలోని ఆసుపత్రిలో మరో క్యాంటీన్ ఏర్పాటు చేసి రోగులకు వారి సహాయకులకు సేవలందించడంలో మెప్మా మహిళా సంఘాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

సేవలతో పాటు ఉపాధి దొరికింది..

మహిళా సంఘాలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మంచి ఉపాధి దొరికిందని సంఘాల మహిళలు ఆనంద పడుతున్నారు. చేసే పనిలో సంతోషం దృఢ సంకల్పంతో పని చేయడం వలన వారితో పాటు మరికొంత స్వయం సహాయక సంఘాల కుటుంబాలకు ఉపాధి కల్పించినట్లు అయ్యింది. ప్రస్తుతం మెడికల్ కాలేజీలో 150 మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. దీంతో పాటు నర్సింగ్ కాలేజీలో మరో 60 మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న క్యాంటీన్లు కూడా మంచి అభివృద్ధిలో ముందుకు పోతున్నాయి. రోజువారీగా కనీసం 5 వేల నుండి 10 వేల వరకు వ్యాపారం సాగుతోంది. దీంతో మహిళా సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకొని వారి జీవనశైలి మార్చుకోవడానికి చక్కని అవకాశం-

క్యాంటీన్‌లతో ఉపాధి పొందుతున్న మహిళా సంఘాలు



మహిళా సంఘాల సభ్యులతో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ (ఫైల్)

క్యాంటీన్‌లతో ఉపాధి పొందుతున్న మహిళా సంఘాలకు లభించింది.

సంఘాలకు మంచి అవకాశం : మెప్మా పీడీ సుభాష్

ప్రభుత్వం తీసుకున్న మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించగలిగాము. కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ శాఖ అధికారుల సహకారంతో జిల్లాలో 5 క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా 15 నుండి 20 కుటుంబాలు అదనంగా ఆదాయం సమకూర్చుకోగలుగుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రారంభించిన క్యాంటీన్లు మంచి ప్రగతిలో ఉన్నాయి. మరికొన్నింటికి బ్యాంకు రుణాల ద్వారా కొంత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నాము. మహిళల్లో ఆర్థిక స్వావలంబన మహిళా సాధికారత కోసం మెప్మా అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటుంది. ఇంకా మిగతా సంఘాలు కూడా స్వయం ఉపాధికి ముందుకొస్తే బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి మరిన్ని కొత్త యూనిట్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తాం.

సేవ చేసే భాగ్యం.. మంచి ఆదాయం వస్తోంది

స్వరూప, మహిళా సంఘ సభ్యురాలు

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమం కింద నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా భవనం ఏర్పాటు చేసి క్యాంటీన్ ఓపెన్ చేయడం జరిగిందని మహిళా సంఘ సభ్యురాలు స్వరూప తెలిపారు. దీని ద్వారా తమకు రోజు ఖర్చులు పోను 2 వేల నుండి 2.5 వేల వరకు ఆదాయం వస్తోందని చెప్పారు. ఆదాయం కంటే కూడా కష్టాల్లో ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి సహాయకులకు సేవ చేసే సదవకాశం పొందగలిగామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తామెంతో ఆనందంగా ఉన్నామని తెలిపారు. తమకు క్యాంటీన్ కేటాయించిన జిల్లా కలెక్టర్‌కి, అదనపు కలెక్టర్‌కి, మెప్మా సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అంతకుముందు పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ అధ్యక్షుడు గుండా నరేష్, ఆర్ఐ ఆర్తి, నాయకులు రమేష్ రావు, సింగరి కిషన్, పుల్యా నాయక్, చుంచు వెంకన్న, నాగరాజు, ఐకేపీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఖానాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సత్తెనపల్లి గ్రామంలో సత్తెనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా రైతుల సౌకర్యార్థం వరి ధాన్యం కొనుగోల **ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్** తమ ప్రభుత్వ



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూమన్న, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, అంకం రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, జిల్లా నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేష్, సార్ల నర్సయ్య, తదితరులున్నారు.

నేడు సోన్ ఉన్నత పాఠశాలలో ఖగోళశాస్త్ర ప్రయోగశాల ప్రారంభోత్సవం

సోన్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఖగోళశాస్త్ర ప్రయోగశాలను మంత్రి ధనసరి అనసూయ సీతక్క, కలెక్టర్, జిల్లా విద్యాధికారులతో శనివారం ప్రారంభించనున్నారు. కలెక్టర్ చొరవతో ఇటీవల 19.44 లక్షల నిధులతో ప్రయోగశాలను ఏర్పాటు చేశారు.

ఆర్టీసీ ప్రయాణికుల మర్యాద దినోత్సవం



ప్రయాణికులకు పువ్వులు అందజేస్తున్న డీఎం

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ప్రయాణికుల మర్యాద దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించింది. డిపో మేనేజర్ పండరి బస్టాండ్‌లో ప్రయాణికులకు స్వాగతం పలుకుతూ గులాబీ పువ్వులు అందజేసి పలకరించారు. ఆర్టీసీలో ప్రయాణిస్తే సురక్షితమని, సుఖప్రదమని తెలిపారు. సంస్థ లోగో ఒకవైపు, క్యూఆర్ కోడ్ మరోవైపు ఉన్న కీ చైన్ అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఎంఎఫ్ నవీన్ కుమార్, ఎస్ఎం ఏఆర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్ కిషన్‌రెడ్డి

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : త్వరలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీలో చేరికలతో సందడి వాతావరణం నెలకొంది. మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల బీఆర్ఎస్ భవన్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్‌కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మామడ మండలంలోని కప్పన్‌పల్లి గ్రామానికి చెందిన సాయిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్‌కిషన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు భైంసాలో బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా శిబిరం

భైంసా, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని బీఎస్ఎన్ఎల్ సంస్థ కార్యాలయంలో శనివారం వినియోగదారుల సేవా శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ డీఈ ఎస్.శర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే సేవా శిబిరాన్ని వినియోగదారులు సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.సంస్థకు సంబంధించిన ఫైబర్, మొబైల్ బిల్లింగ్ సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇదే క్రమంలో సంస్థ పురోభివృద్ధికు వినియోగదారులు తగు సూచనలు,సలహాలు అందించాలని కోరారు.

మంత్రి కోసం ఎదురుచూసి..

● తాంసిలో జొన్నల కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

తాంసి, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉదయం నుంచి మంత్రి కోసం ఎదురు చూసి చివరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం ఇంచార్జి మంత్రి సీతక్క వస్తున్నారని అన్ని ఏర్పాట్లు చేశారు. కాని రాత్రి 8 గంటల వరకు కూడా ఆమె రాకపోవడంతో చివరిక్షణంలో ఆమె పర్యటన రద్దయ్యింది. చివరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాత్రి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో వచ్చిన రైతులు కొంత మేర శాంతించారు.

● తలమడుగులో రద్దయిన మంత్రి ప్రోగ్రాం

తలమడుగు: మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ.కోటీ 56 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించేందుకు శుక్రవారం రాష్ట్ర మంత్రి. సీతక్క చేతిలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపట్టగా, రాత్రి 8 గంటల వరకు అధికారులు, నాయకులు, కార్యకర్తలు మండల వాసులు ఎదురు చూసినప్పటికీ జిల్లా కేంద్రంలో కార్యక్రమాలు ఎక్కువ ఉన్నందున. రాత్రి సమయము కావడంతో ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు అధికారులు సమాచారం అందించడంతో మండలవాసులు ఎంతో నిరాశ చెందారు. ఉదయం నుంచి మంత్రి వస్తున్నారని వారీగా ఏర్పాటు చేపట్టినప్పటికీ రాత్రి 8 గంటల సమయంలో. మంత్రి కార్యక్రమం రద్దు కావడంతో నిరాశకు గురయ్యారు. మండలానికి మంత్రి వస్తే.. ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వస్తాయని ఎదురు చూశారు. అదేవిధంగా కొంతమంది రైతులు మంత్రిని కలిసి రెండు లక్షల రుణమాఫీ చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ మంత్రి కార్యక్రమాలు రద్దు కావడంతో నిరాశ చెందిపోయారు. ఆస్పత్రి ప్రారంభోత్సవం మళ్లీ ఎప్పుడు చేసేది ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతుల ఆత్మహత్యలు : ఎమ్మెల్యే అనిల్

తలమడుగు, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన రైతు కుమ్మరి లింగన్న అప్పుల బాధతో ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు లింగన్న రుణమాఫీ కాలేదని, రైతుబంధు రాలేదని పొలంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం తనని కలిచివేసిందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని అసెంబ్లీలో సైతం డిమాండ్ చేశానని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ, పట్టా పాస్ బుక్ ఉన్న రైతులకు రైతుబంధు సాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్పొద్ది పోత లింగు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు పిడుగు అభిరాం రెడ్డి, మగ్గిడి ప్రకాష్, ఉత్తమ్, తిరుమల్ గౌడ్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉట్నూర్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి అన్నారు. మండలంలోని ముసళ్లపాడు, తాండ్ర గ్రామాల్లో మీ కోసం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిలో సెల్‌ఫోన్ల వాడకం బాగా పెరిగి పోయిందని, దీన్ని ఆసరాగా చేసుకుని అక్రమణదారులు ప్రజలను మోసగించడానికి అనేకయాప్లను ప్రవేశ పెట్టి ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ప్రజలు సైతం అక్రమణదారుల మాయమాటలకు మోసపోతున్నారన్నారు. ఉచితంగా ఎవరు డబ్బులు ఇవ్వరని అలాంటి కాల్స్ వస్తే స్పందించవద్దన్నారు. గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలు, మోసాలు దృష్టికి వస్తే 100కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగన్న, ఉట్నూర్ పోలీసు సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



ఉట్నూర్ సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం



నేరడిగొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

● ఆదిలాబాద్ జిల్లాలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

ఉట్నూర్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దీనిలో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో, క్యాథలిక్ చర్చి, మోరియా, హైబ్రోన్ తదితర చర్చిలలో మంచి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్యాథలిన్ చర్చి ఫాదర్ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండల కేంద్రం నుంచి చెక్‌పోస్టు కొత్తగూడ సమీపంలో ఉన్న గుట్ట వరకు శిలువతో ర్యాలీ నిర్వహించారు. మంచి శుక్రవారం సందర్భంగా క్రైస్తవులందరు పిల్ల పాపలు పెద్ద మనుషులతో కొత్త దుస్తువులు ధరించి చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందువులు, ముస్లింలు క్రైస్తవులకు గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

● వేడుకలకు హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: గుడ్ ఫ్రైడే సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలో గల చర్చిలో శుక్రవారం నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి ఫాథర్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ చర్చి సభ్యులు కోరిన కోరికను నెరవేర్చే బాధ్యత తనదని అందరూ కలిసి మెలసి ఉండాలని భారత దేశంలో అందరూ సామానులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ ఛైర్మన్ నానక్ సింగ్, రాథోడ్ సురేందర్, ప్రతాప్ తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లి: క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండుగల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని హోలీ ట్రినిటీ క్యాథలిక్ చర్చిలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చర్చి ఫాదర్ పీఎల్, జోసెఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు యేసుక్రీస్తు శిలువ మార్గంను మోస్తూ యేసు క్రీస్తు సందేశాన్ని విన్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు పాపుల కోసం ప్రాణత్యాగం చేసి శిలువపై వేలాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, మల్లేల సుందర్, తుంగపిండి నితేష్, చందు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్: గుడ్ ఫ్రై డేను క్రైస్తవులు ఆదిలాబాద్ జిల్లాలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చితోపాటు పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు కొనసాగించారు. ఈ సందర్భంగా శిలువ యాత్ర నిర్వహించారు. ఏసుక్రీస్తు వేషాధారణలో శిలాన్ని మోస్తూ గుడ్ ఫ్రై డే ఘట్టాన్ని వివరించారు. పాస్టర్లు గుడ్ ఫ్రై డే ప్రాముఖ్యతను వివరించారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే 25వ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని మాజీ మంత్రి జోగురామన్న కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో మాజీ మంత్రి వాల్ పెయింటింగ్ వేస్తూ సభ విజయవంతానికి శ్రీకారం చుట్టారు. అనంతరం రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రతిష్టను దిగజారుస్తుందని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మరోసారి దెబ్బతీసే ప్రయత్నంలో మోసపూరిత పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఇందులో ఇజ్జగిరి నారాయణ, అలాల అజయ్, పండ్ల శ్రీనివాస్, గంద్రత్‌రమేష్, సంతోష్, నర్సాగౌడ్, ఉగ్గేవిఠల్, కుమ్రరాజు, అశోక్, వనోద్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్: ఈ నెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరుగనున్న పార్టీ రాజకీయ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకులను ఆదేశించారు. శుక్రవారం ఎర్రవెల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయోత్సవంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యచరణకు సంబంధించిన అంశాలను చర్చించేందుకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధినేత కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలోని సమీక్ష సమావేశం నిర్వహించారని మాజీ జడ్పీటీసీ చారులత తెలిపారు. ఇందులో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులతో ఆమె పాల్గొన్నారు.

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి : ఆత్రం



బాపురావుకు వీడ్కోలు పలుకుతున్న ఉపాధ్యాయులు

నేరడిగొండ, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పీజీ హెడ్ మాస్టర్ల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మాలోత్ పంచఫుల బాపూరావ్ పదవి విరమణ కార్యక్రమం కుంటాల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించగా.. పీజీ హెడమాస్టర్ల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగ్లోత్ అంబారావ్, మాలోత్ బాపూరావ్‌కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అడే నూర్ సింగ్. రిటైర్డ్ ఈ ఈ భీంరావ్. మేనేజర్ లచ్చిరాం. టీచర్ దేగవత్ భీంరావు, వెంకట్ రాం, మోతిలాల్, చందర్ సింగ్, గణేష్, కిషన్, గంగారాం, తుకారం, తదితరులు ఉన్నారు.

కరెంట్ బ్రేక్‌డౌన్‌ను కనిపెట్టేస్తుంది!

(5వ పేజీ తరువాయి...)



● ఫాల్ట్ ఫాసేజ్ ఇండికేటర్ పరికరాలు

పరిస్థితులకు విద్యుత్ శాఖాధికారులు చెక్‌పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇకపై ఎల్‌సీ తీసుకోవాలంటే ఎక్కడ సమస్య తలెత్తిందో దానికి సంబంధించిన ఫొటోలను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత దానిని పరిశీలించిన అనంతరం అవసరమైతేనే సబ్‌స్టేషన్ అధికారి అదే యాప్‌లోనే అనుమతులు ఇస్తారు. ఎల్‌సీపై కచ్చితమైన నిర్ధారణ చేసుకున్న తర్వాతనే సిబ్బంది విద్యుత్ మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. ప్రతీ విద్యుత్ శాఖాధికారి, సిబ్బంది తమ ఫోన్‌లో ఈ ఎల్‌సీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో తరచూ తలెత్తే విద్యుత్ అంతరాయానికి చెక్‌పెట్టడంతో పాటు విలువైన ప్రాణాలను కాపాడే వీలుంటుందని అధికారులు చెబుతున్నారు.

యువతిని వేధించిన వ్యక్తిపై కేసు



పోలీసుల అదుపులో యువకుడు

బోథ్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలానికి చెందిన ఓ యువతిని వేధించిన కేసులో నిజామాబాద్ జిల్లా రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కందుకూరి గ్రామానికి చెందిన యువకుడు హలీం బేగును శుక్రవారం అరెస్టు చేసి పంపించినట్లు బోథ్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు. అమ్మాయిని వేధిస్తున్నాడన్న కుటుంబీకుల ఫిర్యాదుతో విచారణ చేసి ఈయనను రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అయన మీద నిజామాబాద్ జిల్లా రెంజల్ పోలీస్టేషన్‌లో రౌడీ షీట్‌తో పాటు నాలుగు కేసులు ఉన్నాయని డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో 2023 సంవత్సరంలో 17 మోటార్ సైకిళ్ల దొంగతనం కేసుల్లో ఈయన నుంచ రికవరీ చేశామని ఎస్ఐ వివరించారు.

'వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి'

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి) : కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం నమాజ్ అనంతరం జిల్లాలోని పలు మసీదుల వద్ద ఎదుట ముస్లింలు ఆందోళన చేపట్టారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చేతికి నల్లా బ్యాడ్జీలను ధరించి కేంద్రం తీరును ఎండగట్టారు. రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా కేంద్రం వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిందని ఆరోపించారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

బోథ్: కేంద్ర ప్రభుత్వం వర్ఫ్ సవరణ చట్టం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మసీదులలో ముస్లింలు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తపరిచారు. వర్ఫ్ చట్టం సవరణ వల్ల ముస్లింలలో ఆందోళన వ్యక్తమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ చట్టం విషయంలో సుప్రీంకోర్టు సైతం పలు సందేహాలను లేవనెత్తం జరుగుతుందని ముస్లింలు పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల వర్ఫ్ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మౌలానా అఖిల్ అహ్మద్ మాజీన్ అబ్దుల్ అలీ తదితరులు పాల్గొన్నారు.



బోథ్‌లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ముస్లింలు

పంటను దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి

సారంగాపూర్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన జొన్నలను దళారులకు అమ్మి మోసపోవద్దని బీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల స్థానిక మార్కెట్‌యార్డుతో పాటు కౌట్ల(బి)లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి.. ఈ సందర్భంగా మాట్లాడారు. జొన్నలు క్వింటాలు ధర రూ. 3371లను ప్రభుత్వ మద్దతు ధరను ప్రకటించిందని రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అబ్దుల్ అది, సొసైటీ ఛైర్మన్ అయిరా నారాయణరెడ్డి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, నాయకులు రావుల రాంనాథ్, రాంశంకర్‌రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్‌రావు, చెన్న రాజేశ్వర్, కరిపే విలాస్, వీరయ్య, తిరుమలచారి, చంద్రప్రకాష్‌గౌడ్, సత్యపాల్‌రెడ్డి, భూమారెడ్డి, రాజారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధు, దయాకర్‌రెడ్డి, మహేష్‌రెడ్డిలతో పాటు రైతులు ఉన్నారు.

ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు రశీదులు ఇవ్వాలి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం జోకిన వెంటనే రైతులకు రశీదులు ఇవ్వాలని బీజేపీ శాసనసభాపక్ష నాయకులు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం అన్నారు. మండలంలోని పీచర గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2,320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2,300 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్నారు. కావునా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. తూకంలో ఎక్కువగా జోకితే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా వైస్ ఛైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎర్ర ముత్యం రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, శ్రీధర్‌రెడ్డి, ఓస రాజు, బన్నేబోయిన పోశెట్టి, సురేష్, మల్లేష్, ప్రవీణ్, మండల నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రంలోని అష్టభుజ వేణుగోపాల స్వామి ఆలయంలో పూజారిగా సేవలు చేసిన రమేష్ శర్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉమ్రి (కే)లో ఉరివేసుకొని ఆత్మహత్య

తానూర్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉమ్రి(కే) గ్రామానికి చెందిన కదం బాలాజీ(45) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై భానుప్రసాద్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. బాలాజీ తనకున్న రెండు ఎకరాల్లో పంట సాగు చేసినా దిగుబడి రాలేదు. దీంతో పాటు కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గతంలో ఒకసారి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గ్రామస్తులు కాపాడారు. మరోసారి గురువారం సాయంత్రం 6గంటల సమయంలో గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు గమనించి కుటుంబీకులు సమాచారం అందించగా.. కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ట్రైనీ ఎస్సై నవనీత్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి భార్య మోనాబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సీతక్క



మావలలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

మావల, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం మావల మండల కేంద్రంలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని పిట్టలవాడ కాలనీలో నిర్మించిన ప్రభుత్వ వృద్ధాశ్రమ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజరెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్‌చారి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోండి

● ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



కుంటాల మండలం కల్లూరులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల, ఏప్రిల్, 18 : (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ కేంద్రాలను రైతులు సద్వినిగపరుచుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కుంటాలతో పాటు కల్లూరు, పెంచికల్‌పాడ్, లింబా (కే), ఓల, అంబకంటి గ్రామాలలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటాల మండలంలో అధిక సంఖ్యలో జొన్న పంట రైతులు సాగు చేసినందుకు మూలంగా స్థానిక వ్యవసాయ శాఖ మంత్రికి ఇక్కడి పరిస్థితి వివరించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కేంద్రాలు ప్రారంభించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. పక్కన మహారాష్ట్ర సరిహద్దు ఉన్నందున అక్కడి రైతులు ఈ కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించకుండా రైతులతో పాటు కొనుగోలు దారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో జొన్నలు విక్రయించిన రైతులకు క్వింటాలుకు రూ.3371 లు ప్రభుత్వం మద్దతు ధర ఏర్పాటు చేసిందన్నారు. సరైన తేమ శాతంతో ధాన్యాన్ని తీసుకవచ్చి విక్రయించిన రైతులు అనంతరం ఆధార్‌కార్డు, పట్టా పాసుబుక్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లను కొనుగోలు దారులకు అందజేయాలన్నారు. అనంతరం భైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆనంద్‌రావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఇక్కడి ఎమ్మెల్యే సహకారంతో గతంలో మాదిరి కాకుండా ఎకరానికి 14 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాంలకు తరలిస్తే ఇటు ప్రభుత్వానికి అటు రైతులకు నష్టం జరగకుండా ఉంటుందని ఇందుకు రైతులు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ సట్ల గజ్జారాం, మాజీ ఎంపీపీలు అప్క గజ్జారాం యాదవ్, అరుణ రమణరావు, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ పటేల్, నాయకులు వెంగల్‌రావు, గంగాధర్, సీతఈవో మురళి, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, సొసైటి సిబ్బంది, రైతులు, బీజేపీ నాయకులు ఉన్నారు.



బూరుగుపల్లి(కె)లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రైతులు కొనుగోలు కేంద్రాల్లో పంట విక్రయించాలి

నర్సాపూర్(జి), ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బూరుగుపల్లి(కె)లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శుక్రవారం ప్రారంభించారు. క్వింటాల్ జొన్నలకు రూ.3,371 ప్రభుత్వం ధర ఉందన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో పంట అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఏసీఎస్ ఛైర్మన్ సట్ల గజ్జారాం, రమణారావు, వెంగళరావు, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కుబీర్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపాటిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావుపాటిల్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంట దిగుబడులను దళారులకు విక్రయించి మోస పోకుండా రైతుల కోసం ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. క్వింటాకుకు రూ. 3371 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్, మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ గంగాచరణ్, భైంసా ఏఎంసీ ఛైర్మన్ ఆనంద్‌రావుపాటిల్, బీజేపీ మండల అధ్యక్షులు ఏశాల దత్తాత్రి, నాయకులు వడ్నం నాగేశ్వర్, బోయిడి విఠల్, చిన్న సాయినాథ్, సాప్లీ రమేష్, కనకయ్య, ఏఎంసీ , పీఏసీఎస్ కార్యదర్శి గంగన్న, క్రాంతికుమార్ నాయకులున్నారు.

మహిళలపై లైంగిక దాడులు ఆందోళనకరం



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా మహిళా నాయకులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి) : మహిళలపై లైంగిక దాడులు, హింసలు పెరిగిపోతున్నాయని రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ, అధ్యక్షులు అరుణజ్యోతి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర సందర్భంగా నిర్మల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన జయంతిని సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ బలహీన వర్గాలు, స్త్రీ హక్కుల కోసం చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఈ నెల 14 నుంచి 20 వరకు మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళా సమస్యల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బిల్కిస్ బానో ఘటన, మణిపూర్ దుర్వినియోగాలపై శిక్షార్హ చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమాలను అణచి వేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని స్పష్టం చేశారు. మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు, హింసలు నిరోధించాలని, ఓటీటీ వెబ్ సిరీస్ పై నిషేధం విధించాలని, పోర్న్ వెబ్‌సైట్‌లపై నిషేధం విధించాలని, పలు రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకురాళ్లు ఆశాలత, సాయిలీల, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రజిత, ప్రసాద, ఐద్వా ఉపాధ్యక్షురాలు సుజాత, లలిత, చంద్రకళ, డి.నూతన్‌కుమార్, తిరుపతి, మురళీ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

'భారత రాజ్యాంగమే బీజేపీ ఎజెండా'



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్న బీజేపీ ప్రతినిధులు

భైంసా, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగమే బీజేపీ ఎజెండా అని భైంసా పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం బస్తీ చలో అభియాన్‌లో భాగంగా భైంసా పట్టణ పరిధిలోని సిద్ధార్థనగర్ కాలనీ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేసేది కేవలం బీజేపీ మాత్రమేనని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా దళిత, గిరిజన వర్గాలకు చెందిన వారిని రాష్ట్రపతులుగా చేసిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. దళితుల అభ్యున్నతియే ధ్యేయంగా ప్రధాని మోదీ నేతృత్వంలో బీజేపీ సర్కార్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సత్ఫలితాలను సాధించిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ శ్రేణులు కాలనీ పరిధిలో ఇంటింటికి వెళ్లి బీఆర్ అంబేడ్కర్ గొప్పతనం, పార్టీ ఆయనకు ఇచ్చిన గౌరవం, కేంద్ర ప్రభుత్వం దళిత అభ్యున్నతి కోసం చేపట్టిన వివిధ అంశాలను వివరించారు. అనంతరం పార్టీకి చెందిన దళిత కార్యకర్త సుదర్శన్ దగ్డే ఇంటికి వెళ్లి బీజేపీ శ్రేణులు అల్పాహారాన్ని చేశారు. ఇందులో పార్టీ ప్రతినిధులు మానిక్ దగ్డే, రావుల పోశెట్టి, నిజాం వేణుగోపాల్, గాలి రాజన్న, బందెల నారాయణ, మహిషా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కాసరోళ్ల ప్రవీణ్ ,సుభాష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.


వాటర్‌షెడ్ పథకం ద్వారా తలమడుగులో నిర్మించిన చెక్‌డ్యామ్


వాటర్‌షెడ్ పథకం కింద ఝరిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్


తలమడుగులో వాటర్‌షెడ్ యాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్ (ఫైల్)


వాటర్‌షెడ్ పథకం ద్వారా చేపడుతున్న రాళ్ల కట్టల నిర్మాణం

రైతుల బతుకుల్లో..

పీఎంకేఎస్‌వై 2.0 వెలుగులు

● గ్రామీణ యువతకు శిక్షణ నైపుణ్యం ద్వారా మెరుగైన జీవనోపాధి అవకాశాలు ● ఆరు గ్రామాల్లో 2.40 కోట్లతో పనులు

తలమడుగు, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు పెరుగుతున్న కాలుష్య నివారణతో భూగర్భజలాలు అడుగంటిపోయి సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా కొండ ప్రాంతాల, పల్లపు ప్రాంతాల్లో గల బంజరు భూముల్లో సాగునీరు లభించక ఎడారిగా మారుతున్నాయి. వీటిని అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ప్రధాన మంత్రి కృషి సంచయి యోజన (పీఎంకేఎస్‌వై) 2.0 వాటర్‌షెడ్ పథకంలో భూసార నీటి సంరక్షణతో బంజరు భూముల్లోనూ రైతులు రెండు పంటలు సాగు చేస్తూ కుటుంబ పోషణతో పాటు నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా తలమడుగు మండలంలో గత రెండేళ్ల క్రితం ఆరు గ్రామాల్లో 2కోట్ల నలభై లక్షరూపాయలతో పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా చెక్ డ్యామ్ నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, రాళ్ల కట్టల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు, యువతి యువకులకు శిక్షణతో కూడిన నైపుణ్యం, శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించడం రైతులకు సబ్సిడీపై స్పింక్లర్లు తదితర వాటిని అందించామని వాటర్ షెడ్ అధికారులు తెలిపారు.

వాటర్ షెడ్ అంటే..

వాటర్ షెడ్ అనగా ఎత్తైన ప్రదేశంలో పడిన వర్షపు నీరు చిన్న వంకలుగా, వాగులుగా ఏర్పడి పల్లపు ప్రాంతానికి ప్రవహించి ఒక పెద్ద వాగు లేదా కాలువ ద్వారా బయటకు పోయే ప్రదేశమును నీటి పరివాహక ప్రాంతం లేదా వాటర్ షెడ్ అంటారు.

వాటర్ షెడ్ ఉద్దేశాలు

- నేల, నీరు, వృక్ష సంపదలను వినియోగించుకోవడం.
- తమ సమస్యలను తాము తీర్చుకోవడంతో పాటు ప్రజల సామర్థ్యాన్ని పెంపొందించడం.
- పేదల వ్యక్తిగత భూములు, పశువుల, పండ్ల తోటలు, చేపల పెంపకం వంటి ఉత్పాదకత పెంపొందించడం.
- పేదల ప్రస్తుత జీవనోపాధులను మెరుగుపరచుకోవడం కొత్తగా జీవన ఉపాధి అవకావాలను కల్పించి వారి సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం.
- పనులు, ఆస్తుల నిర్వహణ మరమ్మతులకు ప్రజలే పూర్తి బాధ్యత వహించేలా ప్రోత్సహించడం.

సహజ వనరుల యజమాన్యం

సహజ వనరులైన భూమి నీరు పచ్చదనం వంటి వాటిని సంరక్షించి వాటి సామార్థ్యాన్ని పెంచుట కోసం భూసార సంరక్షణ, నీటి సంరక్షణ పనులు వాటర్‌షెడ్ పథకం ద్వారా, పండ్ల తోటల పెంపకం అడవి మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలకు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని ప్రాజెక్టులతో చేపడుతున్నారు.

భూ సంరక్షణ పనులు

వాటర్ షెడ్ గ్రామంలోని భూమిని ఎత్తయిన ప్రాంతం నుంచి పల్లపు ప్రాంతం వరకు ప్రవహించే వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు వర్షం పడిన చోటనే నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూమి కోతను అరికట్టి మెట్ట పంటలు సమృద్ధిగా పండించుటకు వాల్‌కు అడ్డంగా వివిధ భూ సంరక్షణ పనులు చేపడుతున్నారు. ఉదాహరణకు సమతల కండకలు, ఖండిత ఖండకాలు పశు నిరోధక కందకాలు, మట్టి కట్టలు, ఒంద్రు మట్టి లోలుటా, బండరాళ్ల తొలగింపు తదితర పండ్లు చేపడతారు.

నీటి సంరక్షణ పనులు

వాటర్ షెడ్ ప్రాంతంలో భూమిలోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేయుటకు అవకాశాలున్న చోట వివిధ రకాలైన నీటి సంరక్షణ పనులు చేపట్టి వృధా పోయే వర్షపు నీటిని నిలువ చేసే భూగర్భజల మట్టాన్ని పెంచడం ద్వారా సాగు విస్తరణను పెంపొందించేందుకు ఎంతగానో దోహద పడుతుంది. ఉదాహరణకు చిన్న ఊటకుంట, ఊట కుంటలు, చెక్ డ్యామ్ తదితర నిర్మాణం చేపట్టడం.

ఉత్పాదక పెంపుదల

సమగ్ర గ్రామీణ అభివృద్ధిని సాధించుటకు ఉత్పాదక పెంపుదల కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. దీనికి వాటర్ షెడ్ నిధుల నుంచి 15 శాతం నిధులు కేటాయిస్తారు. ఉత్పాదక పెంపుదల కింద రైతులకు సబ్సిడీపై యంత్రాలను అందిస్తారు. టాక్టర్ పనిముట్లు, మార్పింగ్ సీట్లు, ఆయిల్ ఇంజన్లు, స్పింక్లర్ యూనిట్స్, డ్రిప్స్ యూనిట్స్, సాగునీటి సరఫరా పైప్‌లు, పవర్ స్ప్రేర్స్, గడ్డి కోత యంత్రాలు, టార్పాలిన్ పట్టాలు తదితర పనిముట్లు ఎస్సీ, ఎస్టీ సన్న కారు రైతులకు సబ్సిడీపై అందిస్తారు.

తలమడుగులో ఆరు గ్రామాల ఎంపిక

తలమడుగు మండలంలోని ఆరు గ్రామాలను గత రెండేళ్ల క్రితం వాటర్‌షెడ్ పథకం ద్వారా ఎంపిక చేశారు. ఝరి, డోర్లి, ఖపర్‌దేవి, ఉమ్రి, కొత్తూరు, పాల్సికే గ్రామాలు ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో ఇప్పటివరకు దాదాపు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా చెక్ డ్యామ్‌ల నిర్మాణం,చిన్న నీటి కుంటల ద్వారా భూగర్భ జలాలను నిలువ చేయడంతో రైతులు రెండు పంటలు సాగు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మహిళలకు 50 వేల వరకు ఆర్థిక సహాయం అందించడంతో స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారన్నారు. వాటర్‌షెడ్ పనులు మండలంలోని మరికొన్ని గ్రామాలకు వర్తింపజేయాలని మండల వాసులు కోరుతున్నారు.

భూగర్భజలాల పెంపుతో రైతులకు మేలు



● రవీందర్ రాథోడ్, డీఆర్డీఏ ప్రాజెక్టు అధికారి

జిల్లాలో వాటర్‌షెడ్ పథకం ద్వారా చేపడుతున్న చెక్ డ్యామ్‌లు నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాలు పెంపొంది రైతులకు మేలు జరిగేందుకు చర్యలు చేపడుతున్నాం. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలి.

లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలి

● గోరక్‌నాథ్, వాటర్ షెడ్ ప్రాజెక్టు అధికారి



వాటర్‌షెడ్ పథకం ద్వారా వృథాగా పోతున్న వర్షపు నీటిని చెక్ డ్యామ్‌లు, కుంటల ద్వారా నీటిని నిలువ చేసి రైతులకు ఉపయోగపడేలా చూస్తున్నాం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళలకు, మహిళా సంఘాలకు రుణాలు అందించే స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికను రూపొందించాం.

రెండు పంటలు వేస్తున్నాం



● గంగన్న, రైతు, కమిటీ సభ్యుడు

మా గ్రామానికి వాటర్‌షెడ్ పథకం రావడంతో వృథా అవుతున్న వర్షపు నీటిని ఒడిసిపడుతున్నాం. చెక్‌డ్యామ్‌లు, నీటికుంటల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొందించి ఎడారిగా మారిన బంజారు భూముల్లో రెండు పంటలు సాగు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నాం.

బాసరలో భక్తుల సందడి

● భారీగా అక్షర శ్రీకార పూజలు


చిన్నారులకు అక్షర శ్రీకారం జరిపిస్తున్న అర్చకులు

బాసర, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): చదువుల తల్లి బాసర సరస్వతీదేవి ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. గుడ్ ఫ్రైడే సెలవుదినం కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. దీనికి తోడు అక్షర శ్రీకార పూజలకు అనువైన మంచి ముహూర్తం ఉండడంతో తెలుగు రాష్ట్రాలతో పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. రెండు అక్షర శ్రీకార మండపాలు పిల్లలకు పూజలు జరిపించే భక్తులతో దినమంతా కిటకిటలాడాయి. రూ.1000 టికెట్ గల మండపంలో 562 మంది 150 టికెట్ గల మండపంలో 218 మంది చిన్నారులకు అక్షర శ్రీకార పూజలు జరిపించారు. అమ్మవారి దర్శనం, పూజల కోసం భక్తులు మూడు గంటలు వేచి ఉండాల్సి వచ్చింది.


అక్షర శ్రీకార మండపంలో భక్తుల రద్దీ

ఆధ్యాత్మికతతో పాటు

ఆరోగ్య పరిరక్షణకూ ప్రాధాన్యత ఇవ్వాలి

భైంసా, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ భక్తి భావాలు పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతో పాటు తమ ఆరోగ్య పరిరక్షణకూ ప్రాధాన్యతనివ్వాలని పతాంజలి యోగ్ పీఠ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మహిళ ప్రభారి మంజూష పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని భారత్ స్పోర్ట్స్ ఏరినా మున్నాలడ్డా గ్రౌండ్స్‌లో భైంసా మహిళా పతాంజలియోగా సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన యోగా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆపద సమయాల్లో కాకుండా అన్ని సమయాల్లోనూ ఆలయాల సందర్శన చేపట్టాలన్నారు. భక్తి భావాలతో మెలుగాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతో వ్యవహరిస్తే అన్నింటా సత్ఫలితాలే ఉంటాయన్నారు. యజ్ఞయాగాదుల నిర్వహణతో ప్రయోజనాలెన్నో ఉన్నాయన్నారు. ప్రతీ మహిళ సమాజ సేవకు తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నిత్యం యోగా సాధన చేపడితే వ్యాధులు దరిచేరవన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి సైతం ఉపశమనం పొందవచ్చునని వివరించారు. ఆధునిక పోకడలు, పాశ్చత్యధోరణి విధానాలు రాజ్యమేలుతుండటంతో సనాతనమైన ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలు ప్రభావాన్ని కోల్పోయేపరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలందరూ చైతన్యవంతులై సనాతన ధర్మానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పరిరక్షణకు అంకితమవ్వాలన్నారు. మతమార్పిడుల పట్ల అప్రమత్తతతో నడుచుకోవాలన్నారు, స్వీయరక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. యోగా శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన యాగంలో అభ్యాసకులందరూ పాల్గొన్నారు. ఇందులో పట్టణ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన యోగా అభ్యాసకులు పాల్గొన్నారు. పతాంజలి మహిళా యోగా సమితి ప్రభారి శోభా మాందాని, యోగా గురువులు డా.మహిపాల్, బాలాజీ, వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


యాగంలో పాల్గొన్న యోగా గురువులు, అభ్యాసకులు

ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం

నేరడిగొండ, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రమాదమని తెలిసినా కొందరు నిర్లక్ష్యంగా ప్రయాణిస్తున్నారు. రోడ్డు నిబంధనలను పాటించాలంటూ రవాణాశాఖ అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నా, పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నా కొంతమంది వాహనదారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో తమ బంధుమిత్రులను వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించి తరలిస్తున్నారు. నేరడిగొండ మండలం కుప్టి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కన్పించిన ఈ దృశ్యం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది.



డీసీఎం వాహనాలో ప్రమాదకరంగా కూర్చున్న ప్రయాణీకులు


వ్యవసాయ భూమిలో బోరుబావులను తవ్వుతున్న దృశ్యం

పాతాళంలోకి భూగర్భజలాలు

● ఆశచావక బోరుబావుల తవ్వకాలు
● ఆర్థికంగా నష్టపోతున్న రైతులు

బోథ్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. అయితే ఆశచావని కొందరు రైతులు నీటి కోసం విచ్చలవిడిగా బోరుబావులను తవ్విస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు.

ఎండుతున్న పంటలను చూసి

తమ కండ్ల ఎదుటనే చేతికిచ్చే పంట ఎండిపోతుండడంతో రైతులు విధి లేని పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవడం కోసం బోరు బావులను తవ్విస్తున్నారు. పాతాళంలోకి వెళ్లిన నీటి చుక్క జడ లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మరోవైపు రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది.

పకడ్బందీగా వాల్టా చట్టం అమలు చేస్తేనే..

రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు విచ్చలవిడిగా బోరుబావులను తవ్వుతున్నారు. అయితే ఈ క్రమంలో ఒక్క పొలంలో మూడు, నాలుగు బోరు బావులు తవ్వించి నష్టాల పాలవుతున్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడే ఆస్కారం ఉంది. బోరుబావుల తవ్వకంపై ఆంక్షలు విధించాలంటే ప్రభుత్వం వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

దిలావర్‌పూర్, ఏప్రిల్18 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ కూలీలు పని చేసే ప్రదేశంలో ఎండలతో వడదెబ్బ బారినపడే అవకాశముందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఉపాధికూలీలకు వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీహెచ్‌వో అవగాహన కల్పించారు. పనిచేసే సమయంలో వదులుగా ఉన్న దుస్తులు ధరించాలని, తలపై టోపీ, టవల్ వేసుకోవాలన్నారు. అలసట అనిపిస్తే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలన్నారు. అస్వస్థత తీవ్రంగా ఉంటే 108కి కాల్ చేసి దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరం ఉన్నవారు ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తీసుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల లోపల ఇంటికి చేరుకోవాలని సూచించారు. కూలీలకు ఓఆర్ఎస్ పొట్లాలు, మందులు ఇచ్చారు. ఫీల్డ్‌అసిస్టెంట్ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దిలావర్‌పూర్ కాంటిజెంట్ వర్కర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోకి చెట్ల కొమ్మలు

● పట్టించుకోని విద్యుత్ అధికారులు

ఉట్నూర్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలితే కరెంట్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులకు తెలిసినా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఈ ట్రాన్స్‌ఫార్మరం చూస్తే అవగతం అవుతోంది. ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి వేణునగర్ వెళ్లే దారిలో అంబేద్కర్ భవన్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గద్దె వద్ద పెరుగుతున్న చెట్టుకొమ్మలు ట్రాన్స్‌ఫార్మర్‌లోకి చొచ్చుకొని పోతున్నాయి. అయినా విద్యుత్ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి ట్రాన్స్‌ఫార్మర్‌లోకి చెట్టు కొమ్మలు వెళ్లకుండా చూడాలని పరిశీలకులు అంటున్నారు.


ట్రాన్స్‌ఫార్మర్‌లోకి వెళ్లిన చెట్టుకొమ్మలు

గాలివాన బీభత్సం

● నిర్మల్ జిల్లాలో తడిసిన పసుపు, నువ్వు పంట ● ఆందోళనలో రైతులు


మామడ మండలం నల్దుర్తిలో తడిసిన పసుపు పంటను నీళ్లలో నుంచి తీస్తున్న దృశ్యం

మామడ, ఏప్రిల్18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో కోతకు వచ్చిన నువ్వుల పంట, పసుపు పంట పూర్తిగా తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పగటి సమయంలో రైతులు లేని క్షణంలో ఒక్కసారిగా బలమైన గాలులు, వర్షం, రాళ్ల పడడంతో రైతులు బయటకు రాలేకపోయారు. కొద్ది సేపట్లోనే పసుపు దిగుబడులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. పంటలు పూర్తిగా నష్టపోవడంతో రైతులు లబోదిబో అంటున్నారు.

పశువులకు తప్పిన ప్రమాదం

మామడ మండల కేంద్రంలో 33/11 కేవీ విద్యుత్ స్తంభం వైరు గాలివానకు కింద పడడంతో అక్కడే మేస్తున్న పశువులకు ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని అటువైపు వెళ్లకుండా చూశారు.


తడిసి ముద్దయిన పసుపు పంట


మామడ ఎంపీడీవో కార్యాలయం ముందు విరిగిన చెట్టు


ప్రమాదకరంగా వేలాడుతున్న 33/11 కేవీ విద్యుత్ వైరు

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.8 | కనిష్ఠం 29.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు



● విద్యుత్ సబ్‌స్టేషన్

కరెంట్ బ్రేక్‌డౌన్‌ను.. కనిపెట్టేస్తుంది!

- జిల్లాకు 74 ఎఫ్‌పీఐ విద్యుత్ పరికరాల మంజూరు
- ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్‌తో అంతరాయానికి చెక్
- త్వరలోనే ఎల్‌సీ యాప్ అమలుకు అధికారుల కసరత్తు
- విద్యుత్ శాఖలో సరికొత్త విధానానికి శ్రీకారం

ఆదిలాబాద్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): కరెంట్ సరఫరాలో అంతరాయానికి చెక్‌పెట్టేందుకు విద్యుత్ శాఖ అధికారులు సరికొత్త విధానానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో విజయవంతంగా అమలు చేస్తున్న ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్ (ఎఫ్‌పీఐ) విధానాన్ని జిల్లాలోనూ అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా వేసవిలో ఈదురు గాలుల బీభత్సానికి కరెంట్ సరఫరా లో తరచూ అంతరాయం ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితులను అధిగమించి విద్యుత్ అంతరాయానికి కారణమైన సమస్యను గుర్తించేందుకు సరికొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు రానున్నారు. సరఫరాలో అంతరాయం ఏర్పడితే రాత్రీ పగలు అన్న తేడా లేకుండా సిబ్బంది ఉరుకులు పరుగులు పెట్టాల్సి ఉంటుంది. సమస్యను గుర్తించేందుకు గంటల తరబడి క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. ఎక్కడ సమస్య ఉందో గుర్తించిన తర్వాత మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించాల్సిన ఉంటుంది. కానీ ఇకపై ఇలాంటి పరిస్థితికి చెక్‌పెట్టేందుకు విద్యుత్ శాఖాధికారులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనున్నారు. ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్‌ల సహాయంతో సమస్యను క్షణాల్లోనే తెలుసుకునే అవకాశం ఉంది. మొదట జిల్లాలోని సమస్యాత్మక సబ్‌స్టేషన్ల పరిధిలో ఈ విధానాన్ని అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా తలమడుగులోని అర్లి(టి), బేల, జైనథ్, నేరడిగొండ, నార్నూర్ మండలాల పరిధిలోని సబ్‌స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా 33 కేవీలో 24 ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్లు, 11 కేవీలో 50 ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్ పరికరాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసేందుకు క్షేత్ర స్థాయిలో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు. త్వరలోనే ఈ విధానం అమలుల్లోకి వస్తే కరెంట్ అంతరాయానికి అడ్డుకట్ట వేసే అవకాశం ఉందంటున్నారు.



● ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్ పని చేసే విధానాన్ని చూపే చిత్రం


● ఫాల్ట్ ఫాసేజ్ ఇండికేటర్ పరికరాలు

సమస్యను గుర్తుపట్టేస్తుంది

ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫాల్ట్ ఫాసేజ్ ఇండికేటర్ పరికరం వెంటనే గుర్తు పట్టేస్తుంది. విద్యుత్ లైన్లకు అమర్చే పరికరాలు వేగవంతంగా పని చేస్తాయి. కరెంట్ బ్రేక్‌డౌన్ అయిన వెంటనే సమస్య ఎక్కడ ఉందో లోకేషన్‌తో సహా సంబంధిత అధికారికి మేసేజ్ రూపంలో ఫోన్‌కు సమాచారాన్ని అందజేస్తుంది. దీని ఆధారంగానే క్షేత్ర స్థాయిలో సమస్యను గుర్తించే అవకాశం ఉంటుంది. గతంలో మాదిరిగా కాకుండా క్షణాల్లోనే సమస్య తలెత్తిన ప్రదేశానికి నేరుగా వెళ్లి మరమ్మతులు చేసే వీలుఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ విధానంతో విద్యుత్‌ను వేగవంతంగా పునరుద్ధరించడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లకు చెట్టు కొమ్మలు తగలడం, సబ్‌స్టేషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజ్ సమస్యలు, ఇతర ఎలాంటి సమస్యనైనా గుర్తించి అధికారులకు సమాచారాన్ని చేరవేయడంతో విద్యుత్ అంతరాయానికి తక్షణ పరిష్కారం చూపే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వేగవంతమైన సేవలు అందించేందుకే..

: జేఆర్ చౌహాన్, విద్యుత్ ఎస్‌ఈ, ఆదిలాబాద్



వినియోగదారులకు మరింత వేగవంతమైన సేవలను అందించేందుకు కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇకపై విద్యుత్ అంతరాయానికి చెక్‌పెట్టేందుకు జిల్లాలో ఫాల్ట్‌ఫాసేజ్ ఇండికేటర్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నాం. జిల్లావ్యాప్తంగా 74 రికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. త్వరలోనే విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ఈ పరికరం ద్వారా సమస్యను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను వేగంగా పునరుద్ధరించే అవకాశం ఉంటుంది.

ఇకపై ఫోన్ చేస్తే ఎల్‌సీ ఇవ్వరు

కరెంట్ సరఫరాలో ఏదైనా సమస్య తెలెత్తితే మరమ్మతులను చేపట్టేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎల్‌సీ (లైన్ క్లియర్)ని తీసుకోవాల్సి ఉంటుంది. ఇకపై ఫోన్ చేసి ఎల్‌సీని తీసుకునేందుకు అవకాశం ఉండదు. దీని కోసం జిల్లా అధికారులు ప్రత్యేకంగా ఎల్‌సీ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. అనధికారికంగా ఎల్‌సీ తీసుకోవడంతో పలు ప్రమాదాలకు కారణమవుతుంది. మరమ్మతులు చేస్తుండగానే విద్యుత్‌ను సరఫరా చేయడంతో యేటా ఎందరో మంది విద్యుత్ సిబ్బంది ప్రమాదాల బారీన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇలాంటి

(తరువాయి 6వ పేజీలో...)


ఆలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

పొన్నారిలో మార్కండేయ ఆలయం ప్రారంభం

తాంసి, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్నారి గ్రామంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఆలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. అంతుకుముందు 21 జంటలతో మహా యజ్ఞం నిర్వహించారు. 11 మంది వేద పండితులు తమ మంత్రోశ్చరణలతో ఈ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా, మధ్యాహ్నం 12 గంటల రెండు నిమిషాలకు ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయంలో మార్కండేయ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాలతో పాటు పక్కన ఉన్న మహారాష్ట్ర నుంచి సైతం మార్కండేయ కులస్థులు హాజరయ్యారు. అనంతరం పెద్దఎత్తున అన్నదానం చేశారు. కాగా, పొన్నారి గ్రామంలో నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ రేఖ రఘు, మహేందర్, మల్లయ్య, కేదారేశ్వర రెడ్డి, ఎల్మ రజనీకాంత్ రెడ్డి, సామ నాగ రెడ్డి, అశోక్, తదితరులు ఉన్నారు.

నేడు జొన్న కొనుగోళ్లు ప్రారంభం

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ గుడిహత్నూర్ ద్వారా ఈనెల 19న ఉదయం 9.15 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆదిలాబాద్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మంత్రి సీతక్క, బోథ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పాయల శంకర్, ఎమ్మెల్సీలు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్యలు హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు తమ జొన్న పంటను దళారులకి మద్దతు ధర కంటే తక్కువ ధరకి అమ్మి నష్టపోవద్దని సూచించారు. గ్రామాల వారీగా వ్యవసాయ అధికారులు తెలిపిన షెడ్యుల్ ప్రకారమే సంబంధిత మార్కెట్ యార్డుకు జొన్న పంటను ఎండలో ఆరబెట్టి 14 శాతం తేమ ఉండే విధంగా చూడాలని, క్వింటాల్‌కు రూ.3,371 మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నాఫెడ్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం ప్రారంభించనున్నట్లు చైర్మన్ సాబ్లె కిషోర్ సింగ్ అన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● 'ఎకరానికి 14 క్వింటాళ్ల జొన్నల కొనుగోలు'

బోథ్: ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న తెల్లజొన్నలను ఎకరానికి 14 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒప్పుకోవడం జరిగిందని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.రాజు యాదవ్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జొన్న పంట ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బోథ్, ఉట్నూర్, భైంసా, ఆదిలాబాద్ మండలాలలో అత్యధికంగా జొన్న పంట సాగవుతున్న విషయాన్ని మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.

సాదాబైనామాలకు త్వరలోనే పరిష్కారం

● జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు ● గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాలను పార్ట్ బిలో పెట్టింది ● ప్రతీ వ్యక్తికి ఉన్న ఆధార్ మాదిరిగానే రైతులకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం ● భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ● రైతుకు, భూమికి తల్లీబిడ్డల అనుబంధం ఉంటుంది : మంత్రి సీతక్క ● పోలీసులతో బీజేపీ నేతల వాగ్వాదం.. స్వల్ప ఉద్రిక్తత

ఆదిలాబాద్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో సాదాబైనామ దరఖాస్తులను తీసుకున్న వాటికి పరిష్కారం చూపలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 9లక్షల 26వేల సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. ధరణి చట్టంలో సాదాబైనామాను చేర్చక పోవడంతో కోర్టు పెండింగ్‌లో పెట్టింది. భూభారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏమైనా భూసమస్యలు ఉంటే రైతులు ఇకపై అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఏ ఒక్క రూపాయి ఖర్చు లేకుండానే సమస్యను పరిష్కారిస్తాం. జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులే వస్తారు. అధికారులు ఇచ్చిన ఆప్లికేషన్లను పూర్తి చేసి ఇస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తారు. గతంలో ధరణితో ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని రైతులకు, భూ యజమానులకు న్యాయం చేసేందుకు భూ భారతి చట్టాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. శుక్రవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కతో కలిసి బోరజ్ మండలం పూసాయి గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. చెప్పినట్లుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామన్నారు. 2020లో నలుగురు వ్యక్తులు కలిసి నాలుగు గోడల మధ్య అర్ధరాత్రి ధరణి చట్టాన్ని రూపొందించి ప్రజలపై రుద్దడం జరిగిందన్నారు. తప్పులు కూడా సరిచేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల ఎకరాలను గత ప్రభుత్వం పార్ట్ బీలో పెట్టిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సుమారుగా 18 రాష్ట్రాలలోని రెవెన్యూ చట్టాలను పరిశీలించిన తర్వాతనే భూభారతి చట్టాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. పింక్‌పార్టీ నేతల స్వార్థం కోసం కొందరికి అక్రమంగా పట్టాపాస్ బుక్‌లు ఇవ్వడం జరిగిందని, మధ్యలో వచ్చిన వారిని మధ్యలోనే పంపించే విధంగా చట్టాన్ని రూపొందించామన్నారు. ప్రతీ మనిషికి ఆధార్‌కార్డు ఉన్నట్లుగానే ప్రతిరైతుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తామన్నారు. త్వరలోనే 6వేల మంది సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణను ఇచ్చి లైసెన్సులు అందజేస్తామన్నారు. ఏజెన్సీలో 1/70 యాక్ట్ అమల్లో ఉంటుంది. ఈ చట్టం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఇందులో కొంత వరకు మాత్రమే రాష్ట్రానికి అధికారాలు ఉన్నాయి. గిరిజనులు, గిరిజనేతరులు మధ్య తలెత్తుతున్న సమస్యలకు ప్రత్యేక కమిటీని వేసి శాశ్వత పరిష్కారాన్ని చూపుతాం. అసెంబ్లీ ముందుకు భూభారతి చట్టాన్ని తీసుకువస్తే బీఆర్‌ఎస్ నేతలు ఎంతో రాద్ధాంతం చేశారన్నారు. ఈ నెల ఆఖరి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడంనగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, ఎమ్మెల్సీ దండేవిఠల్, సీనియర్ నాయకులు వేణుగోపాలచారి, డీసీసీబీ చైర్మన్ అడ్డిబోజారెడ్డి, ఐటీడీఏ చైర్మన్ తిరుపతి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ, గృహనిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి జ్యోతిబుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ రాజార్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా, అదనపు ఎస్పీ కాజల్‌సింగ్, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, తదితరులు పాల్గొన్నారు.

రైతుకు, భూమికి తల్లీబిడ్డల అనుబంధం : మంత్రి సీతక్క

రైతులకు భూమితో తల్లీబిడ్డల అనుబంధం ఉంటుంది. భూమితోనే ఆదాయం రావడంతో పాటు ఆకలి తీరుతుందని, వినోభావే స్ఫూర్తితో భూస్వాముల భూములను పేదలకు పంచడం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. భూమితోనే మానవుని మనుగడ కొనసాగుతుంది. గత ప్ర భుత్వం ధరణి పేరుతో రైతులను దగా చేసిందని విమర్శించారు. ధరణి బాధలు తొలగిపోయి భూభారతితో రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కనీసం కాస్తుకాలాన్ని కూడా లేకుండా చేసింది. దౌర్జన్యంగా రైతుల నుంచి భూములను లాగేసుకున్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ గతంలో చెప్పిన విధంగానే ధరణిని తొలగించాం. మళ్లీ తప్పులు జరుగకుండా అధికారులు పని చేయాలి. క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్‌లు చేయాలని మంత్రి అన్నారు.


మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పక్కన మంత్రి సీతక్క

మంత్రులకు ఘన స్వాగతం

భూభారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరయ్యేందుకు శుక్రవారం జిల్లాకు వచ్చిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కలకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లతో పాటు ఎమ్మెల్యే పాయల శంకర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డిలు పుష్పగుచ్ఛాని అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి బోరజ్ మండలం పూసాయి గ్రామంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు తరలివెళ్లారు.

అవగాహన సదస్సులో స్వల్ప ఉద్రిక్తత

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న భూభారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించేందుకు బోరజ్ మండలం పూసాయి గ్రామంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు జిల్లాఇన్‌చార్జీ మంత్రి సీతక్క, పలువురు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. సభా వేదికపైకి మంత్రులతో కలిసి ఆదిలాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కందిశ్రీనివాస్ రెడ్డి వెళ్లారు. దీనిని గమనించిన బీజేపీ నేతలు, కార్యకర్తలు అధికారిక కార్యక్రమంలో కంది శ్రీనివాస్‌రెడ్డి ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. వెంటనే ఆయనను సభావేదికపై నుంచి పంపించాలని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులతో బీజేపీ నేతలకు వాగ్వివాదం జరిగింది. వారిని సభా వేదిక నుంచి దూరం పంపించే క్రమంలో తోపులాట చోటు చేసుకోవడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. అక్కడే ఉన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు అధికారులను అప్రమత్తం చేసి ఆందోళనకు దిగిన బీజేపీ నేతలను అక్కడి నుంచి పంపించేశారు.


అవగాహన సదస్సుకు హాజరైన రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు



పోలీసులతో వాగ్వాదానికి దిగిన బీజేపీ నేతలు,కార్యకర్తలు


మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి

హక్కుల సాధనకు పోరాటాలను ఉధృతం చేస్తాం

● ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): మహిళ హక్కుల సాధనకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహిళ హక్కుల పరిరక్షణ బస్సు జాతర యాత్ర శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు యాత్రబృందానికి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడారు. మహిళ హక్కుల పరిరక్షణ సాధనే లక్ష్యంగా అంబేద్కర్ పూలే ఆశయాల సాధన దిశగా ఐద్వా ముందుకెళ్తుందన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలన్నారు. ఇందులో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కెఎన్ ఆశలత, జిల్లా కార్యదర్శి లంక జమున, అధ్యక్షుడు కోవే శకుంతల, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.మంజుల, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ప్రభావతి, లలిత, ఎంపీఆర్డీ కార్యదర్శి అరిఫాబేగం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు లంక రాఘవులు, సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎ.కిరణ్ పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి : పశు వైద్యాధికారి

నేరడిగొండ, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని మండలంలోని రైతులు, పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్దికొండ, రాజురా గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో పశు వైద్య సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 450 పశువులకు ముందస్తు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇచ్చినట్లు పశు వైద్యాధికారి సుశీల్ తెలిపారు. ఇందులో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్ర రమేష్, గూగుల్ లచ్చన్న, బాలు, తదితరులు పాల్గొన్నారు.

'అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి'

ఆదిలాబాద్ అర్బన్/ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అన్ పార్లమెంటరీ వర్డ్స్ వాడుతూ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన శైలేష్‌పై అట్రాసిటీ నాన్‌బెయిలబుల్ కేసులు వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో సంజీవరెడ్డి, ప్రభాకర్, లింగన్న, దర్శనాల సంటి, షేక్‌నసీం, కొండూరి రవి, మానే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

భూభారతి ఒక విప్లవాత్మక మార్పు : కలెక్టర్

జైనథ్, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం ఒక విప్లవాత్మకమైన మార్పు అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం జనథ్ ఉమ్మడి మండలంలోని పూసాయి గ్రామంలో భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలంలో ఆర్ఓఆర్ చట్టంపై రైతులందరికీ అవగాహన కల్పించి రైతు భూమికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సాదాబైనామా ద్వారా రైతులదరికి తమ భూమి ప్రకారం హక్కులను కల్పిస్తామన్నారు.

● ప్రభుత్వాలు ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉండాలి : ఎంపీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉండాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ అన్నారు. శుక్రవారం జైనథ్ ఉమ్మడి మండలంలోని పూసాయి గ్రామంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, సీతక్క ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ఓఆర్ భూభారతి రెవెన్యూ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూమి హక్కులపై రైతులు ఇబ్బందులు పడకుండా క్షేత్ర స్థాయిలో తహసీల్దార్, ఆర్‌డీఓ, జేసీ, కలెక్టర్ తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఎంపీ కోరారు.

● ధరని పోల్టర్‌ను బంగాళఖాతంలో కలిపాం : ఎమ్మెల్యే బొజ్జు

తెలంగాణలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్‌ను బంగాళఖాతంలో కలిపామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.

● ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి : ఎమ్మెల్యే పాయల

కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశ పెడుతున్న ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమ రాష్ట్ర వాటా చెల్లించి అమలు చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, సీతక్క ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. ఏజెన్సీ నాన్ ఏజెన్సీ రైతు సమస్యలను పరిష్కరంచాలని అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.


తలమడుగు మండలంలో నిర్మించిన చెక్ డ్యామ్

రైతుల బతుకులను మార్చిన పీఎంకేఎస్‌వై 2.0 వాటర్ షెడ్ పథకం

● గ్రామీణ యువతకు శిక్షణ నైపుణ్యం ద్వారా మెరుగైన జీవనోపాధి అవకాశాలు ● ఆరు గ్రామాల్లో రూ.2 కోట్ల 40 లక్షలతో పనులు

వివరాలు 7లో..